Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

మంగళవారం TUESDAY || 19.05.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 244 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




## కేరళలో యూడీఎఫ్ ప్రభుత్వం..

# సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం

- కేరళ నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం
- పదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన యూడీఎఫ్ కూటమి
- రాజకీయ ప్రత్యర్థిగా భావించే రమేశ్ చెన్నితాలకు హోం శాఖ కేటాయించిన సీఎం
- తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమానికి రాహుల్ గాంధీ, ఖర్గే హాజరు




**తిరువనంతపురం మే, 18 (సూర్యసేన ప్రతినిధి):** కేరళలో పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికార పగ్గాలు చేపట్టింది. నేడు తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆర్లేకర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సతీశన్‌తో పాటు మరో 20 మంది ఎమ్మెల్యేలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. కొత్త మంత్రివర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు రమేశ్ చెన్నితాల, కే. మురళీధరన్, ఏపీ అనిల్ కుమార్‌లకు స్థానం లభించింది. అలాగే, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్ కూడా కేబినెట్‌లో చేరారు. మిత్రపక్షాల నుంచి ఐయూఎంఎల్ సీనియర్ నేత పీకే కున్హాలికుట్టి, ఆర్ఎస్పీ నేత షిబు బేబీ జాన్, కేరళ కాంగ్రెస్ నేత మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్ (జాకబ్) నేత అనూప్ జాకబ్ వంటి ప్రముఖులు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ వేడుకకు వేలాది మంది యూడీఎఫ్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. రాజకీయ ప్రత్యర్థికి హోంశాఖ.. సతీశన్ సంచలనం: కేరళ రాజ కీయాల్లో ఓ అరుదైన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి వీడీ సతీశన్, అత్యంత కీలకమైన హోం శాఖను తన వద్ద ఉంచుకోకుండా పార్టీలోని తన రాజకీయ ప్రత్యర్థిగా పేరున్న సీనియర్ నేత రమేశ్ చెన్నితాలకు కేటాయించారు. ఇది పార్టీలో అంతర్గత విభేదాలకు ముగింపు పలికి, సమన్వయంతో ముందుకు సాగాలనే సంకేతాలను ఇస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని చెన్నితాల ధ్రువీకరించారు. "పదేళ్ల తర్వాత యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన ఈ రోజు కేరళ ప్రజలకు శుభదినం. ప్రజలకు సుపరిపాలన అందించడం మా కర్తవ్యం. నేను హోం శాఖ బాధ్యతలు చేపట్టబోతున్నాను" అని ఆయన తెలిపారు.

# 'మన దేశం గురించి తెలియకనే ఆ విమర్శలు'

## డచ్ ప్రధానికి భారత్ గట్టి కౌంటర్

- భారత్‌లో మైనారిటీల హక్కులపై డచ్ ప్రధాని ఆరోపణలు
- భారత సామాజిక వ్యవస్థ, చరిత్రను వివరిస్తూ విదేశాంగ శాఖ కౌంటర్
- అనేక మతాలు శతాబ్దాలుగా వర్ధిల్లుతున్నాయని స్పష్టం



**ఢిల్లీ, మే, 18 (సూర్యసేన ప్రతినిధి):** భారత్‌లో పత్రికా స్వేచ్ఛ, మైనారిటీల హక్కులపై డచ్ ప్రధానమంత్రి రోబ్ జెట్టన్ చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. మన దేశ సామాజిక, ప్రజాస్వామ్య వ్యవస్థపై కనీస అవగాహన, తగిన సమాచారం లేకపోవడం వల్లే ఇలాంటి విమర్శలు చేశారని తిప్పికొట్టింది. ది హేగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ మాట్లాడుతూ.. కేవలం అజ్ఞానం వల్లే ఇలాంటి ప్రశ్నలు, ఆరోపణలు ఎదురవుతున్నాయని స్పష్టం చేశారు. రోబ్ జెట్టన్ ఏమన్నారంటే.. : ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశానికి ముందు రోబ్ జెట్టన్ భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో కేవలం పత్రికా స్వేచ్ఛతో పాటు మైనారిటీల హక్కులు ఒత్తిడిలో ఉన్నాయని నిరాధార ఆరోపణలు చేశారు. దీనిపై తమ ప్రభుత్వం ఆందోళన చెందుతోందని ఓ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇలాంటి అంశాలను తాము క్రమం తప్పకుండా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. డచ్ ప్రధాని వ్యాఖ్యలకు భారత్ తన ప్రజాస్వామ్య బలాన్ని తెలియజేసేలా గణాంకాలతో కూడిన కౌంటరిచ్చింది. భారత్ 140 కోట్ల జనాభాతో, 5,000 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన గొప్ప వైవిధ్యభరితమైన దేశమని జార్జ్ గుర్తుచేశారు. హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలు ఇక్కడే పుట్టాయని తెలిపారు. అన్ని మతాలు శతాబ్దాలుగా వర్ధిల్లుతున్నాయని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ మంది ఓటర్లు పాల్గొనడమే భారత ప్రజాస్వామ్య శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో మైనారిటీల జనాభా 11 శాతంగా ఉంటే ప్రస్తుతం అది 20 శాతానికి పైగా చేరిందని ఇది మన సమ్మిళితత్వానికి నిదర్శనమని జార్జ్ కౌంటర్ ఇచ్చారు. అయితే, మోదీతో భేటీ అనంతరం డచ్ ప్రధాని జెట్టన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇరు దేశాలూ ప్రజాస్వామ్యానికి, సుపరిపాలనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తాయని పేర్కొనడం గమనార్హం.

## నార్వే ప్రధానితో మోడీ భేటీ..

# ఇరు దేశాల సంబంధాలపై చర్చ

**న్యూఢిల్లీ, మే, 18 (సూర్యసేన ప్రతినిధి):** ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా నార్వేలో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా నార్వే ప్రధాని స్టోరేతో మోడీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. అంతకముందు ఓస్లోలో ప్రధాని మోడీకి నార్వే ప్రధాని ఘన స్వాగతం పలికారు.మోడీ మాట్లాడుతూ.. "ఈ రోజు నార్వే ఇండో–పసిఫిక్ మహాసముద్రాల చొరవలో చేరడం మాకు చాలా సంతోషంగా ఉంది. రెండు ప్రధాన సముద్ర దేశాలుగా.. సముద్ర ఆర్థిక వ్యవస్థ, సముద్ర భద్రత, సామర్థ్య నిర్మాణం వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడానికి మేము కలిసి పనిచేస్తాం. ఈ రోజు మేము త్రికోణాకార అభివృద్ధి సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. ఏ సమస్యకైనా సైనిక ఘర్షణ పరిష్కారం చూపలేదనే విషయంలో మేమంతా ఏకతాటిపై ఉన్నాం. అది ఉక్రెయిన్‌కు సంబంధించినదైనా లేదా పశ్చిమాసియాకు సంబంధించినదైనా.. ఘర్షణలను త్వరితగతిన నిలిపివేసి, శాంతిని పునరుద్ధరించడమే లక్ష్యంగా సాగే ప్రతి ప్రయత్నానికి మేము మద్దతు ఇస్తాము..ఇస్తూనే ఉంటాము." అని మోడీ తెలిపారు "ఈ రోజు మేము భారతదేశం–నార్వే మధ్య సంబంధానికి 'హరిత వ్యూహాత్మక భాగస్వామ్యం' రూపాన్ని ఇస్తున్నాం. స్వచ్ఛ ఇంధనం నుంచి వాతావరణ



స్థితిస్థాపకత వరకు.. నీలి ఆర్థిక వ్యవస్థ నుంచి హరిత నౌకా రవాణా వరకు ప్రతి రంగాన్ని విస్తరించిన ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం, భారతదేశ పరిమాణం, వేగం, ప్రతిభను నార్వే సాంకేతికత, మూలధనంతో కలపడం ద్వారా రూపుదిద్దుకుంటోంది. భారతదేశపు ఆర్కిటిక్ పరిశోధనా కేంద్రమైన 'హిమాద్రి' కార్యకలాపాలను సులభతరం చేసినందుకు మేము నార్వేకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఇస్రో, నార్వేజియన్ అంతరిక్ష సంస్థ మధ్య ఈ రోజు సంతకం అవుతున్న అవగాహన ఒప్పందం. అంతరిక్ష రంగంలో మా సహకారానికి ఒక కొత్త కోణాన్ని జోడిస్తుంది.." అని పేర్కొన్నారు.

# బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

## సిరిసిల్లలో బీఆర్ఎస్, బీజేపీల ఘర్షణతో ఉద్రిక్తత





**రాజన్న సిరిసిల్ల, మే, 18 (సూర్యసేన ప్రతినిధి):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్టయిన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలపై బీజేపీ శ్రేణులు దా డికి దిగాయి. ఈ ఘటనలో పలువురు బీఆర్ఎస్ నేతలు గాయప డ్డారు.బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడినప్పటికీ బీఆర్ఎస్ నేతలు నిరసనలు ఆపలేదు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమం లో ఉద్రిక్తతలు తలెత్తడంతో జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే, డీఎస్పీ నాగేంద్రచారి బీజేపీ నేతలను అడ్డుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక బీఆర్ఎస్ నేతలను సముదాయించి పంపించారు.



## బస్తర్ రూపురేఖలు

# మారుస్తా:అమిత్‌షా

**ఛత్తీస్‌గఢ్ మే, 18 (సూర్యసేన ప్రతినిధి):** ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బస్తర్ జిల్లాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి, భద్రతకు సంబంధించి పలు కీలక ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా బస్తర్ ప్రాంత సమగ్ర అభివృద్ధి, శాంతిభద్రతలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధాని మోడీ నాయకత్వ ంలో దేశంలో మావోయిజాన్ని దాదాపు అంతం చేశామని అమిత్ షా అన్నారు. బస్తర్ ప్రాంత రూపురేఖలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించిందని వెల్లడించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన 70 భద్రతా క్యాంపులను (ావఎబతీఞఎ ఝఎజూం) ఇకపై 'సేవా కేంద్రాలు'గా మార్చబోతున్నట్లుగా ప్రకటించారు. ఈ కేంద్రాల ద్వారా స్థానిక గిరిజన ప్రజలకు రేషన్, వైద్యం, విద్య వంటి అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట అందిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. బస్తర్ ప్రాంతాన్ని పారిశ్రామికం గా,ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గుజరాత్ తరహా అభివృద్ధి నమూ నాను ఇక్కడ అమలు చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, కమ్యూనికేషన్



వ్యవస్థల బలోపేతం ద్వారా బస్తర్ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. బస్తర్ యువతలో అపరమైన ప్రతిభ దాగి ఉ ందని.. వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కేంద్రం కట్టుబడి ఉందని అన్నారు. అందుకు ఒలింపిక్స్ ప్రమాణాల తరహాలో ఇక్కడ క్రీడా మౌలిక వసతులను కల్పిస్తామని, గ్రామీణ స్థాయి క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని అమిత్ షా ప్రకటించారు.

## ఆలయ పూజారుల జీతాలపై పిల్..

# విచారణకు సుప్రీంకోర్టు నో

- ప్రభుత్వ నియంత్రణలోని ఆలయ పూజారుల జీతభత్యాలపై దాఖలైన పిల్ తిరస్కరణ-ఈ విషయంలో జోక్యం చేసుకోలేమన్న సుప్రీంకోర్టు ధర్మాసనం- సంబంధిత అధికారులను ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ అనుమతి-పూజారులను ఉద్యోగులుగా గుర్తించాలని పిటిషన్‌లో అభ్యర్థన

**న్యూఢిల్లీ, మే, 18 (సూర్యసేన ప్రతినిధి):** దేశవ్యాప్తంగా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సేవాదార్లు, ఇతర సిబ్బందికి ఏకరీతి వేతనాలు, సంక్షేమ ప్రణాళికను రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ఈ పిల్ దాఖలు చేశారు. ప్రభుత్వ ఆధీనంలోని ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు, సిబ్బంది వేతనాలు, సేవా నిబంధనలను సమీక్షించేందుకు జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. వేతనాల కోడ్ 2019లోని సెక్షన్ 2(కే) ప్రకారం పూజారులను, ఆలయ సిబ్బందిని 'ఉద్యోగులు'గా గుర్తించి, వారికి కనీస వేతనం, ఇతర కార్మిక సంక్షేమ రక్షణలు కల్పించాలని అభ్యర్థించారు. ప్రభుత్వాలు ఆలయాలపై పరిపాలన, ఆర్థిక నియంత్రణ చేపట్టినప్పుడు ప్రభుత్వానికి పూజారుల మధ్య యజమాని–ఉద్యోగి సంబంధం ఏర్పడుతుందని పిటిషనర్ వాదించారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో



పూజారులు, సిబ్బంది కేవలం రూ. 1,000 నుంచి రూ. 5,000 మధ్య ఉన్న నామమాత్రపు గౌరవ వేతనాలు, దక్షిణలపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి పెన్షన్, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక భద్రత కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎండ వేడిమిని తట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్ల పంపిణీ





– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..

**నల్గొండ టౌన్, మే 18 (సూర్య సేన) :** వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజల రాకపోకలను నియంత్రిస్తూ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో టీఎస్జిఆర్ఈఏ నల్గొండ జిల్లా సంఘం సహకారంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వాటర్ బాటిల్స్, క్యాప్స్ (హ్యాట్స్), గ్లూకోజ్ పౌడర్, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు క్లాత్ బ్యాగులు సుమారు రూ.50,000 విలువ గల తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండుటెండల్లోనూ ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్లపై గంటల తరబడి నిలబడి వాహనాల రాకపోకలను సమన్వయం చేస్తూ ప్రమాదాలు జరగకుండా కృషి చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని, ఎండలు, వర్షాలు వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా విధి నిర్వహణలో రాజీ పడరని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రిటైర్డ్ ఎంప్లాయీస్ ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన టీఎస్జిఆర్ఈఏ (తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్) ప్రతినిధులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, టీఎస్జిఆర్ఈఏ జి. దామోదర్ రెడ్డి (రాష్ట్ర గౌరవాధ్యక్షులు), జి. వెంకట్ రెడ్డి (జిల్లా అధ్యక్షులు), జి. నారాయణ రెడ్డి (భవన కమిటీ చైర్మన్), కె. యుగేందర్ రెడ్డి (రాష్ట్ర ఉపాధ్యక్షులు), ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, సి హెచ్ యాదగిరి, ఆర్థిక కార్యదర్శి,ఎం. శంకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి,మండల కార్యదర్శి వాసుదేవ్, కె. రామలింగం,రమేష్,కోర్ కమిటీ ఛైర్మెన్,రామనాథం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి



– సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన

**గరిడేపల్లి ప్రతినిధి, మే 18 (సూర్య సేన) :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ధరలను నియంత్రించి, ఎన్నికల అనంతరం విడతల వారీగా పెంచుతూ ప్రజలను మోసం చేస్తున్నారని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పెరిగిన ఇంధన,

గ్యాస్ ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మరింత భారాన్ని మోపడం అన్యాయమని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సీపీఐ నాయకులు యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, షేక్ నబీసాహెబ్, ఈద చిన్న భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కూడలిలో ట్రాఫిక్ ఆంక్షలు...

– వరంగల్ దారిలో పైవంతెన పిల్లర్ల నిర్మాణం

– ఈ ఆదివారం నుంచి అమలు

రంగారెడ్డి, మే 18 (సూర్య సేన): ఉప్పల క్రాస్ రోడ్ లోట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఉప్పల్ –నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కోసం మల్కాజిగిరి నగరపాలక సంస్థ ( ఎం ఎం సి ) ట్రాఫిక్ పోలీసులు ఆదివారం నుంచి దాదాపు 3 నెలల పాటు ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయించారు. కూడలి నుంచి వరంగల్ వెళ్లే దారిలో 4 ఎత్తైన పిల్లర్లులు నిర్మించాల్సి ఉండటంతో వాహనాలను దారి మళ్ళించాల్సి వచ్చిందని ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి తెలిపారు.

– దారి మళ్లింపు ఇలా..

రామంతపూర్ లేదా హబ్సిగూడ వైపు నుంచి వరంగల్ వైపు వెళ్లే వారు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, వెనుక నుంచి బీరప్ప గడ్డ, మండే మార్కెట్,మీదగా విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర జాతీయ రహదారిని చేరుకోవచ్చు. నాగోల్ ఎల్బీనగర్ చౌరస్తాల నుంచి ఉప్పల్ చౌరస్తా మీదగా వరంగల్ వెళ్లవలసిన వాహనదారులు మాత్రం దారి మార్చుకోవాల్సిందే. హయత్ నగర్ మీదుగా పెద్ద అంబర్పేట వద్దన్న ఓఆర్ఆర్ లేదా సర్వీస్ రోడ్డు ద్వారా ఘట్కేసర్ వద్ద వరంగల్ రోడ్డుకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పీర్జాదిగూడ నుంచి నాగోలుకు వెళ్లాలంటే నల్లచెరువు కట్ట దిగగానే కుడివైపున ఏషియన్ మాల్ కనిపిస్తుంది దానికి ఎదురుగా ఉప్పల్ భగాయత్ లేఅవుట్ చేరుకొని రహదారి ఉంటుంది ఆ మార్గం ద్వారా నాగోల్ లోని మూసి ఉన్నది బ్రిడ్జి వరకు చేరుకోవచ్చు. పీర్జాదిగూడ నుంచి సికింద్రాబాద్ నల్లచెరువు నుంచి ఉప్పల్ వైపు వెళుతుండగా కూడలికి 200 మీటర్ల ముందు ఎడమవైపు తిరిగితే లక్ష్మారెడ్డి కాలనీ రోడ్డు ఉంటుంది ఆ మార్గం మీదగా వెళ్లి కుడిమలుపు తీసుకుంటే ఉప్పల్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న మాస్టర్ ఛేఫ్ హోటల్ వద్ద నాగోల్ రోడ్డుకు చేరుకోవచ్చు కొద్ది దూరంలోని యూటర్న్ వద్ద మలుపు తీసుకుంటే సికింద్రాబాద్ వెళ్ళిపోవచ్చు. నాగోల్ నుంచి వరంగల్ రోడ్డుకు నాగోల్ మెట్రో స్టేషన్ కింద యుటర్న్ తీసుకుని ఉప్పల్ భగాయత్ లేక లేఅవుట్ మీదగా వెళ్తూ నల్లచెరువు వద్ద వరంగల్ జాతీయ రహదారిని చేరుకోవచ్చు. హబ్సిగూడ నుంచి నాగోల్ ఈ మార్గంలో వెళ్లే వారికి ఎలాంటి ఆంక్షలు లేవు కూడలి మీదగా సాఫీగా వెళ్లవచ్చు. ఈ ఆంక్షలు మూడు నెలలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు.

# సంగీతం సార్వజనీయం...

– భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నారపరాజు రామచంద్రరావు

రంగారెడ్డి, మే 18 (సూర్య సేన): సంగీతం అజరామరమైనదని సార్వజనీయమైనదని, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నారప రాజు రామచంద్రరావు అన్నారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖల సౌజన్యంతో, ఆనంద భైరవి సాంస్కృతిక సాంఘిక సంస్థ 14వ వార్షికోత్సవంలో, జరిగిన సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రవీంద్ర భారతి వేదిక అయ్యింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయిని సైతం కరిగించి, మనిషి రోగాన్ని సైతం నయం చేసే కళ, సంగీతానికి సొంతమని అంతటి విలువైన సంగీతాన్ని అదే స్థాయిలో,

ఆలపించే అతి కొద్ది మంది లెజెండరీ సింగర్స్ లో ఆశాభోంస్లే ఒకరిని ఆమెకు నివాళి అర్పించారు. ఇదే కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ పాటల ప్రపంచాన్ని ఏలిన టాప్ సింగర్స్ లో ఆశాభోంస్లే ఒకరిని, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పాటలు పాడారని ఎందరో సంగీత విద్వాంసుల చెంత పనిచేసిన ఘనత ఆమెదని అన్నారు. ఆశాభోంస్లే స్మృతి పదంలో ప్రముఖ నేపథ్య గాయని ఎస్పీ శైలజ కి 'ఆనంద భైరవి ఆశాభోంస్లే ఎక్సలెన్సీ అవార్డు" ప్రధానం చేశారు. అదేవిధంగా ప్రముఖ గాయకులు డాక్టర్ బంటికి ఆనందభైరవి బెస్ట్ మ్యూజిషియన్ అవార్డు, అందించారు అదేవిధంగా చైర్మన్ మేడిది సుబ్బయ్య ట్రస్ట్ మేడిది వెంకటేశ్వరరావుకి నిత్యసేవ నిరతి పురస్కారం, కళా సేవక్ సేవ రత్న కళాబందు వడ్లకొండ వెంకట్రావుకి గెస్ట్ స్టార్ పురస్కారాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో ఆనందభైరవి సభ్యులు సాయి నాగ సందీప్,



చిరంజీవి ఉమా సింధు, శ్రీమతి రాధా మోహన్, డాక్టర్ హిమబిందు ప్రముఖ గాయకులు మహేష్ కల్లేపల్లి మోహన్, తమ గళాలను వినిపించారు. కార్యక్రమ నిర్వహణ శ్రీమతి శారదా సాయి చేయగా విశిష్ట అతిథులుగా ఏలూరి శ్రీనివాసరావు, విఆర్ యుగంధర్,నాగవర్మ, దోనేపూడి చక్రపాణి, సంతోష్ నగర్ దేవాలయ చైర్మన్, తిరుమల బ్యాంక్ ఫౌండర్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్ సభకు అధ్యక్షత వహించి కార్యక్రమ నిర్వహణ కొనసాగించారు.

– ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఎస్పీ శైలజ గాన విభావరి కార్యక్రమానికి ముందు ప్రముఖ నేపథ్య గాయని, స్వర్గీయ పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం సోదరీమణి ఎస్పీ శైలజ ఆశాభోంస్లే ఆలపించిన అనేక గీతాలు పాడడమే కాకుండా, గోవుల్లు తెల్లన గోపయ్య నల్లన అనే పాట పాడి ప్రేక్షకులచే కే కరతాళ ధ్వనులు అందుకున్నారు . ఈ సందర్భంగా, సంతోష్ నగర్ శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, డాక్టర్ నల్లదిగా శ్రీనివాసాచార్యులు, ఎస్ పి శైలజను వేద మంత్ర ఆశీర్వాదంతో ఆశీర్వదించారు.

# మాయమైపోతున్నడమ్మా రైతన్నవాడు...

– భారతీయ కిసాన్ సంఘటన జాతీయ ప్రధాన కార్యదర్శియర్రం వెంకటరెడ్డి

రంగారెడ్డి, మే 18 (సూర్య సేన): క్రమక్రమంగా దేశంలో రైతుల సంఖ్య తగిపోతూ ఉందని మాయమైపోతున్నడమ్మా రైతన్న వాడు,అని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ కిసాన్ సంఘటన జాతీయ ప్రధాన కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి. సోమవారం మీడియాతో మాట్లాడుతూ యాంత్రికరణ భూముల కార్పొరేటీకరుణ కన్నా ప్రమాదకరంగా పంటల ఉత్పత్తి ఖర్చులు పెరగడం కనీసం మద్దతు ధరలు లభ్యం కాకపోవడం వల్ల వ్యవసాయం వదిలిపెట్టి రైతు ఇతర రంగాలకు వలస వెళుతున్నాడని వ్యవసాయ కార్మికులు గ్రామంలోని వ్యవసాయేతర కార్మిక వర్గం గా రూపొందుతున్నారని అన్నారు. మరోవైపు సాంప్రదాయ భూస్వాముల స్థానంలో పెట్టుబడిదారీ భూస్వాములు పుట్టుకొస్తున్నారని గతంలో వ్యవసాయ రంగంలో వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, మధ్యతరగతి రైతులు, ధనిక రైతులు, భూస్వాములు, అనే ఐదు వర్గాలుగా ఉండగా వ్యవసాయేతర కార్మికులు, పెట్టుబడిదారీ భూస్వాములు, అనే రెండు కొత్త వర్గాలు ఇప్పుడు వారికి తోడయ్యారని అన్నారు. వ్యవసాయం దండగ అన్న పాలకవర్గాలు పెట్టుబడిదారీ ఆర్థికవేత్తల నోళ్లు నొక్కే విధంగా పెట్టుబడిదారీ భూస్వాములు ఫామ్ హౌస్ కల్చర్ పెరగడానికి ఏమి అర్థం చెబుతారని ప్రశ్నించారు?

పట్టణ భూ సంస్కరణలు చట్టం (2000 చదరపు గజాలకు మించి ఉన్నచో ప్రభుత్వానికి అమ్మాలి ) దాదాపు పట్టణీరణకు ఆటంకంగా ఉన్నదని నిలుపుదల చేశారని అన్నారు. గ్రామీణ భూసంస్కరణలలో చట్టాన్ని ( ఉదా. ఐదుగురు సభ్యులకు కుటుంబం 11వ తరం నాణ్యత గల భూమిని తెలంగాణలో 54 ఎకరాలు ఉంచుకోవచ్చు ) కూడా అమలు చేయకుండా దానికి తూట్లు పొడుస్తున్నారని భూసంస్కరణల చట్టంలో ప్రారంభంలోనే లొసుగులు పెట్టారని 1.ట్రస్టీలకు ఎన్ని ఎకరాలైనా ఉండవచ్చు 2. కాఫీ రబ్బర్ తోటలకు సీలింగు వర్తించదు. 3. క్యాబినెట్ ఆమోదిస్తే సీలింగ్ వర్తించదని అన్నారు.

– మద్దతు ధర లెక్కల్లో తప్పులు

సంగీతం సార్వజనీయం కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ సూచన ప్రకారం పంటకు సీ2 ప్లస్ 50 ( ఉత్పత్తి ఖర్చుపై 50%) చెల్లిస్తామని ప్రకటించిందని కానీ కేంద్ర పాలకవర్గం తెలివిగా ఉత్పత్తి ఖర్చును తగ్గించి చూపుతోందని 1. ఉపకరణాల ధరలు2. కుటుంబ శ్రమ( కూలీల శ్రమతో సహా)3. భూమిపై చేసిన నిర్మాణాలను( బోర్లు పైపులైన్లు షెడ్ల నిర్మాణం వరకు తెచ్చిన రుణంపై వడ్డీ ఈ నిర్మాణాల అరుగుదల ) గమనంలోకి తీసుకొని ఉత్పత్తి ధర నిర్ణయించాలని తెలిపారు. మొదటి రెండు కూడా తగ్గించి



తీసుకోవడం మూడోదాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి 50 శాతం ధర కలిపి ప్రకటిస్తున్నారని కేంద్రం 23 పంటలకు ప్రకటిస్తున్న మద్దతు ధరలు ఆయా రాష్ట్రాల ఉత్పత్తి ఖర్చు కన్నా తక్కువగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు బహిరంగంగానేవిమర్శిస్తున్నాయని పేర్కొన్నారు. ధరలు తప్పుగా నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర కాదు కదా కనీసం మద్దతు ధర కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అమెరికా ప్రభుత్వం 100 శాతం పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించి అమలు చేస్తుందని మన దేశంలో తక్కువ ధరలకు పంట కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి 60 నుండి 120 శాతం లాభాలకు అమ్ముకుంటున్నారని వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ వ్యాపారంలో అధిక లాభాలు రావడంతో కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ ఉత్పత్తులను పెట్టుబడులను బదలాయిస్తున్నాయని అన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రాక రుణాలు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఇచ్చిన నివేదిక ప్రకారం 2018 నుండి 2022 వరకు 27% రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇందుకు కారణం అప్పులే అని ఈ విధానం మారడానికి వ్యవసాయ వ్యవసాయత్ర భూములను జాతీయం చేయాలని సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ద్వారా పంటలు పండించాలని ఏ పరిస్థితిలోనూ వ్యవసాయ భూమిని వ్యవసాయయేతర భూమిగా మార్చరాదని ఈ విషయాలు అమలు చేస్తే దరిద్రం తగ్గుతుందని రైతు పచ్చగా ఉంటాడని అన్నారు.

# 220 ఎకరాల పట్టా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ప్రజావాణి లో రైతులు ఫిర్యాదు



హుజూర్నగర్ ప్రతినిధి, మే 18 (సూర్య సేన): మేళ్లచెరువు రెవెన్యూ సర్వేనెంబర్ 1057లో 220 ఎకరాల రైతుల పట్టాభూములను భూభారతి నిషేదిత జాబితా(22–ూా) నుండి తొలగించాలని, అక్రమంగా భూభారతి నిషేధిత జాబితాలో చేర్చి రైతులను వేదింపులకు గురిచేస్తున్న రెవిన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు, న్యాయవాది కమతం నాగార్జున సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో శ్రీనివాసులు ను కలిసి పిర్యాదు చేశారు.మేళ్లచెరువు సర్వేనంబర్ 1057 లో మొత్తం 631 ఎకరాల భూమి ఉండగా ఇందులో 18.15 ఎకరాలు ప్రభుత్వ భూమి,8.06 ఎకరాల భూమి సీలింగ్ భూమి, 156 ఎకరాల భూదాన్ భూమి కలదు. మిగులు దాదాపు 463.02 ఎకరాల పట్టా భూమి కలదు. ఇట్టి విస్తీర్ణంలో 110 ఎకరాల పట్టా భూమి మైహోం సిమెంట్స్ పరిశ్రమ వద్ద ఉన్నది.దాదాపు 333 ఎకరాల పట్టా భూమి రైతుల వద్ద ఉన్నవి. రైతుల వద్ద ఉన్న 333 ఎకరాల పట్టాభూమిలో 220 ఎకరాల భూమి ప్రభుత్వ, సీలింగ్ భూమి అంటూ ఎటువంటి సమాచారం పట్టదారులకు ఇవ్వకుండా భూభారతి నిషేదిత జాబితా(22–ూా) లో ఇటీవల రెవిన్యూ అధికారులు అక్రమంగా చేర్చారని ఆర్డీవోకు రైతులు, న్యాయవాది కమతం నాగార్జున వివరించారు. మైహోమ్ సిమెంట్ పరిశ్రమ కబ్జాలో ఉన్న ప్రభుత్వ, సీలింగ్,భూదాన్ భూములు మొన్నటి వరకు నిషేధిత జాబితాలో ఉండగా ప్రస్తుతం ఆ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి రైతుల పట్టా భూములను నిషేధిత జాబితాలో పెట్టినట్లు నాగార్జున ఆర్డీవో శ్రీనివాసులు కు వివరించారు.రైతుల పట్టా భూములను ఏకపక్షంగా సీలింగ్ భూములనీ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా పరిగణించాలని అందుకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

15రోజుల్లో 185 మంది పట్టదారుల సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డీవో శ్రీనివాసులు రైతులకు హామీ ఇచ్చారు. రైల్వే లైన్ భూసేకరణ సమస్యను సైతం త్వరలో పరిష్కరించినట్లు ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ప్రజావాణిలో ఆర్డీవో శ్రీనివాసులకు ఫిర్యాదు చేసిన వారిలో బుస్సా కనకరావు,బిజెపి రామయ్య,తోకల వెంకటేశ్వర్లు,రెళ్ల ఉప్మారావు, పసుపులేటి రామారావు, నరాలశెట్టి నరసింహారావు, నరాలశెట్టి రామ్మూర్తి పలువురు రైతులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం -- యువతకు సన్మార్గం



– నేరేడుచర్లలో యోగ మెడిటేషన్, వాక్ మారథాన్ నిర్వహణ

**నేరేడుచర్ల ప్రతినిధి, మే 18 (సూర్య సేన) :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో యోగ మెడిటేషన్ మరియు వాక్ మారథాన్ కార్యక్రమాన్ని సోమవారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల వేదికగా నిర్వహించారు. ఎంపీడీవో డి. సోమసుందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగ టీచర్ జి. శృతి విద్యార్థులు, యువతతో యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప వరం 'యోగ' అని పేర్కొన్నారు. యోగ ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని, ఇది శారీరక మరియు మానసిక వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాను అభ్యసించడం ద్వారా ఏకాగ్రత, ధారణ సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. యువత దుష్ప్రవర్తనలు, దుర్వ్యసనాలకు లోనుకాకుండా యోగ నియంత్రిస్తుందని, అందరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు, ఎంఈఓ బాలు, పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, డాన్స్ మాస్టర్ రాజు, పంచాయతీ కార్యదర్శులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై సైదిరెడ్డికి ఘన సన్మానం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందనలు




**నేరేడుచర్ల (ప్రతినిధి, మే 18 సూర్య సేన) :** నేరేడుచర్ల పోలీస్ స్టేషన్కు నూతన సబ్ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ఎర్రెడ్ల సైదిరెడ్డిని సోమవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్స్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ ప్రజలకు భద్రత, ట్రాఫిక్ సమస్యలు లేకుండా మెరుగైన సేవలు అందించాలని కోరారు.

పోలీస్ శాఖ చేపట్టే సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ సభ్యుల పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎస్కే యూసుఫ్, పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు బి. సైదులు నాయక్, నీలా శ్రీనివాస్, బాల వెంకటేశ్వర్లు, షావయ్య తదితరులు పాల్గొన్నారు.

# వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీ (సైమ్ ల్యాబ్స్) లో "మాక్ డ్రిల్"






**నల్గొండ / చిట్యాల, మే 18 (సూర్య సేన) :** ప్రమాదాలు సంభవించినప్పుడు మనల్ని మనం రక్షించుకుంటూనే ఎదుటివారిని కాపాడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, వ్యవస్థలను బలోపేతం చేసే విషయమై జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల ఆదేశాల మేరకు సోమవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాష్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీ (సైమ్ ల్యాబ్స్) లో నిర్వహించిన "మాక్ డ్రిల్" నమూనా విన్యాసానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగాల ప్రతిస్పందన, సంసిద్ధతపై వివిధ జిల్లాలలో సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన, సంసిద్ధతకు ఎంపిక కాగా,

ఈ నమూనా కార్యక్రమాన్ని పిట్టంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వియాస్ సైంటిఫిక్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించడం జరిగింది. నమూనా విన్యాసాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు సంబంధిత కంపెనీ తక్షణమే స్పందించాలని, ఫైర్, వాటర్, వైద్య ఆరోగ్య శాఖల బృందాలు నిర్దేశించిన సమయంలో అప్రమత్తం కావాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ వారిని వారు కాపాడుకుంటూనే ,తోటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందనతో పాటు, పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండడం, తద్వారా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు నమూనా విన్యాసాలు ఉపయోగపడతాయన్నారు. దీని ద్వారా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు ఉద్యోగులను ఏ విధంగా సంరక్షించుకోవాలో తెలుస్తుందని చెప్పారు. ఇలాంటి విన్యాసాల వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు చనిపోయేవారి సంఖ్యను పూర్తిగా తగ్గించడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్సలను అందించవచ్చని, తద్వారా సంఘటన సంభవించినప్పుడు ఎంతవరకు సిద్ధంగా ఉన్నామనే విషయం అర్థం అవుతుందన్నారు.

ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు హైదరాబాద్ నుండి కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో పరిశీలించారు.

# ప్రతి ఒక్కరూ శారీరక మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి






నల్గొండ టౌన్, మే 18 (సూర్య సేన ): ప్రతి ఒక్కరూ శారీరక మానసిక ఆరోగ్యం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న విద్యా గ్రామర్ స్కూల్లో నిర్వహించిన యోగ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈనెల 18 నుండి 23 వరకు యువజన వారోత్సవం నిర్వహించనున్నాము. ఇందులో భాగంగా సోమవారం" ఫిట్ ఏ యాక్టివ్ తెలంగాణ" లో భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి, ఈ వారం రోజులపాటు ఫిట్ తెలంగాణ ఫిజికల్ లీటరసి పై కార్యక్రమాలు ఉంటాయి. మనుషులు ప్రతిరోజు వివిధ పనుల నిర్వహించడం వల్ల శరీరం అలసటకు గురవుతుంది, అందువల్ల ఆరోగ్యకరమైన భోజనంతోపాటు, వ్యాయామం ,యోగ వంటివి చేయాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫిట్నెస్ పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి. యోగ ,శారీరక వ్యాయామం ఇందుకు పనికొస్తాయి. యోగా జీవితంలో ఒక భాగం కావాలి. ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ అనుసరిస్తే ఎలాంటి రోగాలు దరిచేరావు. ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అన్నారు. ఈ వారం రోజులపాటు ఫిట్ నెస్ తో పాటు, పర్యాటకానికి సంబంధించిన కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా క్రీడలు ,యువజన సర్వీసుల శాఖ అధికారి అక్బర్ అలీ ,మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే మారథన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు.




# ఏడు రోజులు అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి

**– సెన్సస్ పనులు వేగంగా పూర్తి చేసేలా సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి.**
**– సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలి – జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ కలెక్టరేట్, మే 18 (సూర్య సేన) :** వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ధాన్యం కొనుగోలు, సెన్సస్, సాదా బైనామా, ఎస్ఐఆర్, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎమ్మెస్వోలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో భాగంగా ప్రతిరోజు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అన్లోడింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని,

ఇప్పటికే కొన్ని సెంటర్లు మూతపడిన నేపథ్యంలో అక్కడి వనరులను ఇతర కేంద్రాల్లో వినియోగించాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఎన్‌హెచ్‌వోలు బాధ్యతగా వ్యవహరించి ట్రాన్స్‌పోర్ట్ శాఖ సమన్వయంతో ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని చెప్పారు. జనగణనకు సంబంధించి జూన్ 9 నాటికి 100 శాతం పూర్తి చేయాలని, ఆర్డీవోలు, కమిషనర్లు బిఎల్ఓలతో సమన్వయం చేసుకుని హెచ్ఎల్బీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు ఇచ్చిన టార్గెట్‌ను 20 రోజుల్లో పూర్తి చేయాలని, రోజుకు కనీసం 30 హెచ్ఎల్బీలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులపై బిఎల్ఓలతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి 90 శాతం పూర్తి అయిన ప్రాంతాలను 100 శాతం పూర్తి చేసేలా చూడాలని చెప్పారు. చనిపోయిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు, డబుల్ ఓట్ల తొలగింపుతో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం అవుతుందని ఉన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లేబర్ రిపోర్టులు త్వరగా నమోదు చేయాలని, అర్హులైన వారికి జాబ్ కార్డులు వెంటనే జారీ చేయాలని తెలిపారు.

జిల్లాలో రైతుల సౌకర్యార్థం ఫుడ్ కోర్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఐదు మాత్రమే ప్రారంభమైనందున మిగతావి త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక్కో ఫుడ్ కోర్టును రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని, ఇవి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల డిఎం రాంపంతి నాయక్ ,సి పి ఓ శ్రీనివాస్ నాయక్, తదితరులు హాజరయ్యారు.

# తుమ్మలపెనపహాడ్ గ్రామంలో మహిళా హత్య ఘటన స్థలం పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్




సూర్యాపేట / ఆత్మకూర్ (ఎస్), మే 18 (సూర్య సేన): భూ సంబంధిత తగాదాలు ఉంటే చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి, చట్టాన్ని ఉల్లంఘించి భౌతిక దాడులు హత్యలు చేస్తే జైలు శిక్షలు తప్పవు ఎస్పీ నర్సింహ ఐపీఎస్ హెచ్చరించారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి తుమ్మలపెనపహాడ్ గ్రామంలో భూతగాదాల నేపథ్యంలో జరిగిన మహిళ హత్య ఘటన స్థలాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పరిశీలించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘటన జరిగిన ప్రదేశంలో క్లూస్ టీం సిబ్బంది, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఆధారాలు సేకరించాయి. నేరానికి పాల్పడ్డ వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేసును వేగంగా దర్యాప్తు చేసి కోర్టుకు పంపించాలని అధికారులకు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ గ్రామానికి చెందిన సురిగి సైదులు సొంత అక్క అంజమ్మకు ఇద్దరికీ భూవివాదం నెలకొని ఉంది,

దీనికి సంబంధించి గతంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది, ఇరువర్గాలను కూడా బైండోవర్ చేసి హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అక్క ఉంటే భూమి నాకు దొరకదని అక్కను తప్పిస్తే త్వరగా భూమి తన సొంతం చేసుకోవచ్చని భావించిన నిందితుడు సైదులు సోమవారం ఉదయం కరువు పని నిమిత్తం వెళుతున్న అంజమ్మ పై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి హత్య చేశాడని ఎస్పీ అన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ భూ సంబంధిత తగాదాలు ఉంటే కోర్టుల సమక్షంలో, పెద్దమనుషుల సమక్షంలో చట్టపరంగా పరిష్కరించుకోవాలని చట్టాన్ని ఉల్లంఘించి భౌతిక దాడులు చేసిన హత్యలు చేసిన జైలుకు వెళ్లడం తప్పదన్నారు. గతంలో గరిడేపల్లి

మండలంలో పొనుగోడు గ్రామంలో భూతగాదాలకు సంబంధించిన జరిగిన హత్య కేసులో నలుగురు నేరస్థులకు యావజ్జీవ కారాగార శిక్ష పడిందని గుర్తు చేశారు. సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. నేరానికి పాల్పడ్డ సైదులు పై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు హత్య కేసు నమోదు చేయడం జరిగింది త్వరితగతిన కేసు దర్యాప్తు చేసి నేరస్తులను శిక్ష పడేలా చేస్తామని బాధ్యత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్సైలు మహేష్, ఐలయ్య, గోపికృష్ణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.....**


**సూర్యాపేట కలెక్టరేట్, మే 18 (సూర్య సేన) :** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 28 దరఖాస్తులు, డిఆర్డిఏ 14, డిడబ్ల్యూఓ 3, హోసింగ్ 2, మిగిలిన 21 దరఖాస్తులు వివిధ శాఖలకి



చెందినవని, మొత్తం 68 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పి డి సన్యాసయ, జడ్పీ సీఈఓ శిరీష, డిఎంహెచ్ఓ వెంకటరమణ డీఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఇఓ అశోక్ , జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# ఈనెల 20న మెడికల్ షాపుల బంద్ విజయవంతం చేయండి

సూర్యాపేట టౌన్, మే 18 (సూర్య సేన): ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్త మెడికల్ షాప్ లు బంద్ కు పిలుపునివ్వగా దానిలో భాగంగా ఈ నెల 20న సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఒకరోజు మెడికల్ షాపులను బంద్ చేయడం జరుగుతుందని. సూర్యాపేట జిల్లా, పట్టణ, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. అక్రమ ఈ ఫార్మసీలు వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదము ఉన్నదని తెలిపారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ జి ఎస్ ఆర్ 220 ఈ ను వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫార్మసీలకు సంబంధించిన జి.ఎస్.ఆర్ 817 ఈ నోటిఫికేషన్ ను రద్దు చేయాలని కోరారు. అలాగే కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న కెమిస్ట్ లకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఇది ఒక వ్యాపార సమస్యగా చూడవద్దు అని ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించినదని ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. కార్పొరేట్ సంస్థల వల్ల చిన్న ,మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటూ కొన్ని సంవత్సరాలుగా వ్యాపారాల మీద ఆధారపడి జీవిస్తున్న లక్షల



కుటుంబాలు జీవన ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఆన్ లైన్ వ్యవస్థను నిర్మూలించాలని ప్రభుత్వాలను కోరారు. బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సూర్యాపేటలో బొడ్రాయి బజార్ లో శ్రీ వినాయక మెడికల్ షాపు , పీఎస్ఆర్ సెంటర్ లో వేదశ్రీ మెడికల్ షాపు, ఎంజి రోడ్ లో కార్తికేయ మెడికల్ షాపు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఒక్కరోజు బంద్ కు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యామ ప్రభాకర్, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముశం హరిప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపగాని గిరి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్, కోశాధికారి చందన లింగయ్య, ఫార్మాసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ కోశాధికారి కర్నాటి వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు

## సంపాదకీయం

మంగళవారం, మే 19, 2026

# అమెరికాను మించి ఇజ్రాయెల్..!

భారత ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్ వెళ్లారు. ఈ పర్యటన భారత్‌కు అతి కీలకమైనదిగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్?ఇజ్రాయెల్ సంబంధాలు కేవలం ఆధునిక ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాదు.. దశాబ్దాలుగా రహస్య సహకారంతో ముడిపడి ఉన్నాయి. ఈ దౌత్య బంధం రక్షణ, సాంకేతికతల్లో కీలక పాత్ర పోషిస్తోంది. దౌత్య సంబంధాలు లేనప్పటికీ ఇజ్రాయెల్ 1971లో భారత్‌కు ఆయుధాలు, శిక్షణ అందించి అమెరికా ఒత్తిళ్లను ఎదిరించింది. ఈ రహస్య చర్య భారత విజయానికి ముఖ్య కారణమైంది. ఇది రెండు దేశాల మధ్య విశ్వాసానికి మొదటి గుర్తింపు. ఇక 1980లో పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్ ధ్వంసా అధికారం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదన భారత భద్రతా ఆందోళనలను పరిష్కరించే స్ఫూర్తిని చూపింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు రెండు దేశాలను వ్యూహాత్మకంగా దగ్గర చేశాయి. ఇరు దేశాల బందాన్ని బలోపేతం చేశాయి. ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ఇచ్చింది. పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు అందించింది. వాటితో భారత్‌పై పాకిస్తాన దాడికి యత్నించింది. అదే సమయంలో ఇజ్రాయెల్ భారత్ యాంటీ డ్రోన్ టెక్నాలజీ అందించింది. దీంతో భారత సైన్య పాకిస్తాన్ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టింది. నెతన్యాహు గతంలో ఐక్యరాజ్యసమితిలో వాషింగ్టన్ కంటే ఢిల్లీనే ఎక్కువగా నమ్ముతామని చెప్పారు. రక్షణ, వ్యవసాయం, అఐ రంగాల్లో సహకారం ఇప్పుడు అభివృద్ధి చెందుతోంది. ఈ చరిత్రాత్మక సంఘటనలు రెండు దేశాల సంబంధాన్ని విశ్వాసంతో బలపరుస్తున్నాయి. భవిష్యత్తులో సైబర్ భద్రత, డ్రోన్ సాంకేతికతల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఆశిస్తున్నాయి. ఇది భారత్ మధ్యప్రాచ్య వ్యూహంలో కీలకమవుతుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి కలిశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ఎయిర్‌పోర్టులో నెతన్యాహు భార్య కాషాయ రంగు దుస్తులు ధరించి వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో మోదీ పర్యటనపై ఒకవైపు సానుకూల విశ్లేషణలు వస్తుండగా కొందరు ఈ పర్యటనతో భారత్‌కన్నా ఎక్కువగా నెతన్యాహుకే లబ్ధి కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మోదీ పర్యటన వెనుక రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. గతంలో భారత్ ? ఇజ్రాయెల్ మధ్య సంత్సంబంధాలు ఉండేవి కావు. పాలస్తీనాపై వ్యతిరేకత కారణంగా భారత్ ఇజ్రాయెల్‌ను దూరంగా ఉంచింది. అయితే పీవీ నర్సింహారావు పాలనలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. బీజేపీ, సంఘ్ పరివార్ మొదటి నుంచి ఇజ్రాయెల్ అనుకూలంగా ఉనానయి. ఇజ్రాయెల్ ముస్లిం దేశాలకు వ్యతిరేకంగా యుద్ధాలు చేస్తుంది. అందుకే బీజేపీ, సంఘ్ ఇష్టపడతాయి. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ, సాంకేతికతల్లో భారత్?ఇజ్రాయెల్ బంధం బలపడింది. తాజా పర్యటనలో ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగం చారిత్రకం. అయితే, విపక్షం ప్రభుత్వ వ్యతిరేకతతో బహిష్కరణ ప్రకటించింది. నెతన్యాహు బలహీన స్థితిలో ఉన్నారు. ఎన్నికలు జరిగితే ఓటమి అవకాశం ఎక్కువ. అవినీతి ఆరోపణలు, జుడీషియల్ సంస్కరణలపై ప్రతిపక్షుల వ్యతిరేకత, హమాస్ దాడి ముందు పదవి కోల్పోయే పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు వ్యతిరేకులు, సౌత్ ఆఫ్రికా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్ట్ వారెంట్ కోరిందినెతన్యాహు మోదీ ఆహ్వానంతో తన ఇమేజ్‌ను మెరుగుపరచుకోవాలని భావించారు. భారత్ ప్రధాని సందర్శన ఆయనకు దేశీయ, అంతర్జాతీయ గౌరవాన్ని పెంచుతుంది. ఈ ప్రాంతంలో చర్చలు ? శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు. అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు. కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు. రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. మరిన్ని చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

# అమరావతి రైల్వే లైన్ కు నిధులు

### 2047 కోట్లు.. 57కిమీ దూరం..!



విజయవాడ, : రైల్వే డిపార్ట్మెంట్, ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న అమరావతి రైల్వే లైన్ కోసం తెలంగాణ రైతుల నుంచి భూసమీకరణ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ -తెలంగాణ బోర్డర్‌లోని ఎర్రుపాలెం గ్రామం పరిధిలోని రైతులు అమరావతి రైల్వే లైన్ కోసం భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇప్పటికే దీనికోసం రైల్వే అధికారులు ఎర్రుపాలెం గ్రామస్తులతో పలు దఫాలు చర్చలు జరుపగా దాదాపు అందరూ ఒప్పుకొన్నట్టు అక్కడి స్థానికుడు, అడ్వకేట్ శ్రీనివాస్ తెలిపారు. నిజానికి ఈ ప్రాజెక్ట్‌లో సంక్లిష్టమైన భాగం ఈ భూ సేకరణ అని రైల్వే భావించింది. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల నుంచి ఏపీ ప్రభుత్వం ఆల్రెడీ సేకరికంచిన భూమి ఉంది. కానీ తెలంగాణలోని ఎర్రుపాలెంలో భూములు అమరావతి రైల్వే లైన్ కోసం ఇస్తారా అని అందరూ అనుమానించారు కానీ తెలంగాణ రైతులు మాత్రం దానికి దాదాపు అంగీకరించడంతో ఈ కొత్త రైల్వే లైన్‌కి అడుగు ముందుకు పడినట్టు అయింది. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం గ్రామానికి శాతాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడికి సమీపంలో ఉన్న జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతనమైంది. ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అయినప్పటికీ ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో పెద్దగా రైళ్లు ఆగవు. విజయవాడ -భద్రాచలం రోడ్డు మెము, విజయవాడ -డోర్నకల్ ప్యాసింజర్, గోల్కొండ ఎక్స్ ప్రెస్, కృష్ణా ఎక్స్ ప్రెస్ మాత్రమే ఇక్కడ రోజూ ఆగుతాయి. ఈ నాలుగు కాకుండా వారానికి రెండుసార్లు ప్రయాణించే చెన్నై -లక్నో ఎక్స్ ప్రెస్‌కి ఈ స్టేషన్‌లో హాల్ట్ ఉంది. చాలా రోజులుగా ఎర్రుపాలెం సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పద్మావతి, శాతవాహన, విజయవాడ -సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్‌లను ఎర్రుపాలెం స్టేషన్‌లో ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ అది ఒక డిమాండ్ గానే ఉండిపోతూ వచ్చింది. అమరావతి బైపాస్ రైల్వే లైన్ ఈ స్టేషన్ నుంచే ప్రారంభం అవుతుందని రైల్వే ప్రకటించడంతో ఎర్రుపాలెం వాసుల మైండ్‌లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ లైన్ వల్ల ఎర్రుపాలెం స్టేషన్ హోదా మారి జంక్షన్ అవుతుంది. దానివల్ల అమరావతి వైపు వెళ్లే కొత్త రైళ్ళతోపాటు ఆల్రెడీ ఉన్న కొన్ని అదనపు రైళ్ళకు కూడా ఈ స్టేషన్‌లో హల్టింగ్ ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఊరు కూడా డెవలప్ అవుతోందని ఇక్కడి రైతులు భావిస్తున్నట్టు రెడ్డి అనే మరో గ్రామస్తుడు తెలిపారు. మొదట కాస్త ఇబ్బందిగా ఫీల్ అయినా మూడు నాలుగు దఫాల మీటింగ్స్ తర్వాత తమ భూములు కొత్త రైల్వే లైన్ కోసం ఇవ్వడానికి ఇక్కడి రైతులు ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న భూములు మార్కెట్ ధరలకు మూడు రెట్లు పరిహారం లభించనున్నట్టు కొందరు గ్రామస్తులు తెలిపారు. భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ భూములను ఇవ్వడానికి వీరు ఒప్పుకొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్‌లో కూడా భూసేకరణ జరగాల్సి ఉన్నా అది పెద్దగా సంక్లిష్టం కాదు. ఆల్రెడీ అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన భూమి ఉంది. ఇది కాక మరికొన్ని గ్రామాల్లో భూసేకరణ జరగాల్సి ఉన్నా ఏపీ ప్రభుత్వం ఆల్రెడీ ఆ పనిలో ఉంది. రైల్వే పరంగా కృష్ణా నదిపై నిర్మించాల్సి ఉన్న కొత్త బ్రిడ్జి ఒక్కటే పెద్ద పని. ఈ ప్రాజెక్ట్ కోసం 2047 కోట్ల బడ్జెట్ కేటాయించింది రైల్వే. దీనికి 2024లోనే అప్రూవల్ వచ్చేసింది. తెలంగాణాలోని ఖమ్మం జిల్లాకు చెందిన ఎర్రుపాలెం నుంచి ఏపీ లోని గుంటూరు జిల్లాకు చెందిన నంబూరు వరకూ అమరావతి రైల్వే లైన్ నిర్మిస్తారు. ఈ రెండు స్టేషన్‌ల మధ్య కొత్తగా 10 స్టేషన్‌లు రానుండగా వాటిలో ఏపీ రాజధాని అమరావతి ఒకటి. 2029 జనవరి నాటికి ఈ రైల్వే లైన్ పూర్తి అయ్యేలా ప్రణాళికలు జరుగుతున్నాయి.

# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

### పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు

న్యూఢిల్లీ, : దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది.

అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది.

ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

# డిజిటల్ ఇండియా చట్టం...




మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత 'డిజిటల్ ఇండియా చట్టం' లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది. ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది. మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్రం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి. అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు – డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది . ఈ రెండు చట్టాలు ఒకదానికొకటి కలిసి పనిచేస్తాయి, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు భారతదేశంలో వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది. 2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో ''ఇంటర్నెట్'' గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి. సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేసే లేదా ఆన్‌లైన్ సేవలను అందించే ఏదైనా కంపెనీ లేదా ప్లాట్‌ఫారమ్‌ను మధ్యవర్తులు అంటారు. ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను "స్వచ్ఛమైన మధ్యవర్తులు"గా వర్గీకరించారు మరియు కలిసి సమూహం చేశారు. మూడవ పక్షాల నుండి ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం లేదా ఇతర కంటెంట్ ఉల్లంఘనలకు సంబంధించి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" రోగనిరోధక శక్తిని తొలగించడంగతంలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" చట్టపరమైన రోగనిరోధక శక్తి ఇవ్వబడింది, వారి సంబంధిత ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మూడవ పక్ష కంటెంట్‌పై వారికి ఎటువంటి నియంత్రణ లేనందున వాటిని సమర్థవంతంగా రక్షించింది. అయితే, మధ్యవర్తులకు రోగనిరోధక శక్తి ఇవ్వబడినందున, వారికి మూడవ పక్ష కంటెంట్ యొక్క నియంత్రణ లేదు, ఇది తరచుగా వాస్తవ తనిఖీ లేకపోవడం మరియు కంటెంట్ ఉల్లంఘనలను తొలగించకపోవడానికి దారితీస్తుంది. డిజిటల్ ఇండియా చట్టం ప్రకారం, ప్రతి మధ్యవర్తి వర్గం కొత్త నిబంధనలకు లోబడి ఉంటుంది, డిజిటల్ ఇండియా చట్టం కింద సైబర్ బెదిరింపు, వంచన, గుర్తింపు దొంగతనం , మోసం, డాక్సింగ్ మరియు హానికరమైన అనధికార వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి కొత్త రకాల సైబర్ నేరాలను కొత్త క్రిమినల్ నేరాలుగా వర్గీకరించాలని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ యోచిస్తోంది . గతంలో, ఈ నేరాలకు జరిమానాలు విధించేవారు మరియు ఐటీ చట్టం ద్వారా నేరంగా పరిగణించబడలేదు. డిజిటల్ స్థలం (బిగ్ టెక్) యొక్క గుత్తాధిపత్యాన్ని తొలగించడంమరియు స్థానిక స్టార్టప్‌ల నుండి న్యాయమైన పోటీని మరియు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అనుమతించడం. పెద్ద యాడ్‌టెక్ కంపెనీలను నియంత్రించే ఇలాంటి సందర్భంలో, డిజిటల్ ఇండియాప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోట్లాది మంది భారతీయ విద్యార్థులు, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మాత్రం ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని స్వాగతిస్తున్నారు.

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు. సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. "పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి" అని స్పష్టం చేశారు. చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల 'ఏజ్ వెరిఫికేషన్' ప్రక్రియ మరింత కఠినతరం కానుంది. అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్

# కాల ప్రవాహంలో జీవన తరంగాలు



మనిషి జీవితం
సుఖ దుఃఖాల తీరాల
మధ్య సాగే ప్రవాహం
జీవితంలో సమస్యలు
సంక్షోభాలు సహజం
జీవితంలో పడుతూ
లేస్తూ సాగడమే
కదా జీవితం

జీవితంలో కాలచక్రం
ఆగదు కాలంతో పాటు
కొట్టుకపోక ప్రతి క్షణాన్ని
ఒక తీపి జ్ఞాపకంగా
మలుచుకో

కాలం నిరంతరం
నడుస్తూనే ఉంటుంది
కాలంతో పాటు
నీవు నడవాలి
అడుగు తడబడనీయకు
గమ్యం చేరే వరకు ఆగకూ

కడలి అలలు ఎదురొచ్చినా
ఆగిపోని నావలా సాగాలి
నీ పయనం ప్రకృతి వికటించిన
నీ పట్టుదల సడలద్దు

అనుభూతుల హరివిల్లును
గుండెల్లో నింపుకో
అలసటలేని పరుగుతో
ముందుకు సాగిపో

అడుగులు అలసిపోవచ్చు
ఆశయాల సాధనలో
వెనుకడుగు వేయద్దు

చీకటిని తిడుతూ కూర్చుంటే
వెలుతురు రాదు
ఒక చిరు దివ్వెను వెలిగించి
వెలుగును ప్రసాదించు

రాలిన ఆకుకైచెట్టు రోదించదు
కొత్త చిగురును ఆహ్వానించడమే
సృష్టి లక్షణం
గతించిన కాలాన్ని తలవక
ప్రస్తుత కర్తవ్యమే
నీ కార్యచరణ కావాలి

నిరాశ నిస్పృహల ముళ్ళ
బాటను దాటి వెళ్లాలి
అపుడే విజయాల
పూల బాట నిన్ను వరిస్తుంది

కన్నీటి అలలు ఎదురైన
వెనుకడుగు వేయకు
చిరునవ్వులతో
లక్ష్యసాధనకై సాగిపో

క్షణ కాలం నవ్వు వెనుక
అనంతమైన ఆనందం ఉంది
చే జారిన గతం కోసం ఏడవకు
చేతిలోఉన్న ఈ క్షణాన్ని వదలకు
లక్ష్య సాధనా మార్గం నుండి
వైదొలగకు

ప్రతి రోజు నవ వసంతమే
అంటూ ఉషారుగా
ఉరకలు వేయాలి
గమ్య స్థానం వైపు
ధైర్యంగా నడవాలి

కాలం మనకోసం
ఆగదు నేస్తమా
ఆగిపోవడం
అంటే జీవితం
ముగిసిపోవడం కాదు
కొత్త ఆలోచనలను
ఆవిష్కరించడం

జీవితంలో ప్రతి క్షణాన్ని
ఆస్వాదిస్తూ నిరంతరం
ముందుకు సాగడమే
నిజమైన జీవితం
జీవితంలో ప్రతి క్షణం
ఒక మధుర జ్ఞాపకం

భయాన్ని వీడి ఆత్మస్థైర్యంతో
ముందడుగు వేయాలి
సాహసమే ఊపిరిగా
ఆనందంగా ముందుకు
సాగడమే జీవితం

కాల రథం పరిగెడుతుంటే
నీవు నిలిచిపోతే ఎలా?
జీవిత పయనంలో
ముందుకు సాగిపో
కాల ప్రవాహంలో
జీవన తరంగాలే
జీవన సాఫల్యతకు
దిక్సూచిగా నిలుస్తాయి

**నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి కరీంనగర్ 9440245771**

## పాస్టర్ అభినయ్ పై చేసిన దుండగుల దాడినీ తీవ్రంగా ఖండించిన - బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్



- ప్రభుత్వం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి
- ప్రవీణ్ పగడాల హత్య విషయం పూర్తిగా మరువకముందే

మరో పాస్టర్ పై హత్యాయత్నం

**పాడేరు / చింతపల్లి, మే 18 (సూర్య సేన) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని చింతపల్లి మండలం నీరుతోటపాలెం గ్రామంలో సుమారు సాయంత్రం నాలుగు సమయం లో పాస్టర్ అభినయ్‌పై గుర్తు తెలియని దుండగులు దారుణంగా దాడి చేశారనీ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ఇటీవల ఆయన పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతంలో భరోసా అనే అంశంపై పాదయాత్ర చేస్తున్నారని అనీ ఈరోజు పాదయాత్ర చింతపల్లి మండలం వెళ్తున్నట్టుగా సమాచారం ఈ క్రమంలో ఆయన పై దాడి జరిగిందనీ దుండగులు ముందుగా పాస్టర్ అభినయ్ కళ్లలో కారం కొట్టి, ఆయన ప్రయాణిస్తున్న కారు అద్దాలను ధ్వంసం చేశారనీ అనంతరం కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేసరని కారులో ఉన్న తోటి వ్యక్తులను కూడా బయటకు లాగి పడేసి, వారి కళ్లలో కారం కొట్టి దాడికి పాల్పడటం అమానుషం. దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే వెంటనే అరెస్ట్ చెయ్యాలని దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల వినతులను స్వీకరించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్



సూర్యాపేట క్రైమ్, మే 18 (సూర్య సేన): జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు.

జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి...



**-కలకోట లక్ష్మయ్య**

**సూర్యాపేట టౌన్, మే 18 (సూర్య సేన) :** ఈ నెల 31న జరిగే సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కలకోట లక్ష్మయ్య కోరారు.
సోమవారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు వెంపటి పురుషోత్తం, ఉప్పలంచు కృష్ణ వారి నామినేషన్లను ఉపసంహరించుకొని తనకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే తాను ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేస్తానని చెప్పారు. పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి తన లక్ష్యమన్నారు. పేదలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 31న జరిగే ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వెంపటి పురుషోత్తం, ఉప్పలంచు కృష్ణ, యామా సంతోష్, శ్రీరంగం రాము,వెంపటి రమేష్, ప్రసాద్, వెంపటి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ శ్రీ సౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతర



**– అమ్మవారిని దర్శించుకున్న ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**పెన్ పహాడ్, మే18 (సూర్య సేన) :** మండల కేంద్రంలో యాదవుల ఇలవేల్పు సౌడమ్మ తల్లి లింగమంతుల స్వామి జాతర అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమైనది. భారీగా భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు ఓ లింగాలి నామస్మరణతో మార్మోగాయి. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అమ్మవారి గంపలెత్తుకొని ఊరేగింపుతో సాంప్రదాయ డప్పు చప్పుల్లతో మహిళలు దేవాలయానికి చేరుకోవడంతో జాతర ప్రారంభమైంది. అమ్మవారి దర్శనం తర్వాత భక్తులు తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ జాతరకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు లతో కలిసి సౌడమ్మ లింగమంతుల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ గ్రామ సర్పంచ్ వగ్గు రవి, మాచారం గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్తి కేశవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అని రెడ్డి వెంకట్ రెడ్డి, దేవాలయ పూజారులు లింగరాజు, బొలక దేవయ్య, మున్న కృష్ణ, మున్న పెద్ద కొమ్ములయ్య, మెంత బోయిన మల్లేష్, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను తక్షణమే పూర్తి చేయాలి....



**- పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై, విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పబ్లిక్ హెల్త్ డి.ఈ పై చర్యలు తీసుకోవాలి**
**- కొత్తపల్లి శివకుమార్, సి.పి.ఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి**


**సూర్యాపేట టౌన్, మే 18 (సూర్య సేన) :** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగాకుండా చూడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈరోజు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేసి,కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ శివకుమార్ మాట్లాడుతూ, సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాడని, ఫలితంగా ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన చెందారు.మార్చి15 లోపు కాంట్రాక్టు పనులు పూర్తి చేయాలని ఉన్నా, ఇంకా అదనపు సమయం కావాలని సెప్టెంబర్ 15వరకు అనుమతి పొంది పనులలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని అన్నారు. తీసిన గుంతలు సరిగా పోర్చకపోవడం, చేస్తున్న పనిలో నాణ్యత లోపించడం, పనులలో నిర్లక్ష్యం వహించడం కాంట్రాక్టర్కు సర్వసాధనమైన అలవాటుగా మారిందని అన్నారు. ఫలితంగా గుంటలలో పడి అనేకమంది కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్నారని ఆవేదన చెందారు. అంతేకాకుండా దుమ్ము, ధూళి ప్రభావంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. పనులను పర్యవేక్షించాల్సిన పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డి.ఈ ప్రజలకు అందుబాటులో లేకపోవడం మూలాన అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి అదే విధంగా పనులను పర్యవేక్షిస్తున్న పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఇంజనీర్లు, క్వాలిటీ కంట్రోలర్ లపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జూన్ లోపు పనులు పూర్తి కాకపోతే వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐపికెఎంఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, సామ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పూర్తిగా విఫలం..



**– మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**నల్లగొండ టౌన్, మే 18 (సూర్య సేన) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పూర్తిగా విఫలమైందని, ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతుల పక్షాన ఉండకుండా, మిల్లర్ల వద్ద కమీషన్లు దోచుకోవడానికే జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మౌనంగా ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం రైతు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ సర్కార్ పాపాలతోనే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. కేసీఆర్ సర్కార్ ఉన్నప్పుడు రైతులు ఏ ఒక్కరోజు ధర్నా చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలంటూ ఏకంగా ఢిల్లీలోనే రైతులతో కలిసి ధర్నా నిర్వహించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ని రైతులు నమ్మి ఇబ్బంది పడుతున్నారన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రికి కనీసం సమీక్షా సమావేశం నిర్వహించే తీరిక లేదా అని ప్రశ్నించారు. తరుగు పేరుతో రైతులను దోచుకుంటుంటే ప్రభుత్వానికి పట్టటంలేదని, క్వింటాకు 10కిలోలు కోత విధిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు సంతోషంగా ఉండేవారని, రూ.70వేల కోట్ల రైతుబంధు ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 18గంటలు రివ్యూ చేసేది ప్రజల కోసం కాదని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమన్నారు. సీఎం రేవంత్ డబ్బుల సంచులు ఢిల్లీకి మోస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోళ్లు జరగక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఏడిపిస్తోందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాసు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మె ల్యేలు రవీంద్రకుమార్, భాస్కర్రావు, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, మాలె శరణ్య రెడ్డి, ప్రసన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల వద్ద చెక్పోస్ట్ లో పోలీసు విస్తృత తనిఖీలు



– తనిఖీలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట రూరల్, మే 18 (సూర్య సేన) :** సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి టేకుమట్ల వద్ద ఏర్పాటుచేసిన పోలీసు చెక్పోస్ట్ తనిఖీలను ఎస్పీ పరిశీలించారు, లాఠీపట్టి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు, సిబ్బంది తవ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ సామాన్య ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ట్రాన్స్పోర్ట్ వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు, చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది కనీస అవసరాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.. అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేయడం జరిగిందని రహదారులపై 24 గంటలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచినదని తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తునట్లు తెలిపినారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానత వ్యక్తులకు కదలికలపై పూర్తిస్థాయి నిగా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిగా ఉంచి రాత్రింబవళ్ళు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ చెక్ పోస్ట్ ఎస్సై రవీందర్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది, జాతీయ రహదారుల సిబ్బంది ఉన్నారు.

## వలస కార్మికులకు పోలీసుల కౌన్సిలింగ్




– 35 మందిని బైండోవర్ చేసిన హుజూర్‌నగర్ పోలీసులు

**హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 18 (సూర్య సేన) :** హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుజూర్‌నగర్, గరిడేపల్లి ప్రాంతాల్లో ఉన్న బేకరీలు, టీ స్టాళ్లు, ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కేరళ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన 35 మంది వలస కార్మికులను సోమవారం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సత్ప్రవర్తన నిమిత్తం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు సీఐ చరమంద రాజు తెలిపారు. సీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వారి వివరాలను సేకరించినట్లు చెప్పారు. అనంతరం వారందరినీ హుజూర్‌నగర్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడంతో పాటు వారి ఫింగర్ ప్రింట్లు, ఆధార్ కార్డు వివరాలను కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రాంతంలో అనుమానాస్పద కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఎస్సై చలి కంటి నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఈ నెల 31న పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికలు...



– ఎన్నికల బరిలో ఆరుగురు అభ్యర్థులు

**భానుపురి, మే 18 (సూర్య సేన) :** ఈ నెల 31న జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 17న వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించినట్లు తెలిపారు.మొత్తం 11 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు చెప్పారు.సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు పేర్కొన్నారు.దీంతో మిగిలిన ఆరుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. బెలిదే శ్రీనివాసులు, బిక్కుమళ్ల ఉపేందర్, కలకోట లక్ష్మయ్య, కుక్కడపు శ్రీనివాసరావు, మీలా వంశీ, మిట్టపల్లి రమేష్ పోటీలో ఉన్నట్లు తెలిపారు.ఈ నెల 31న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ,ఓటు వేసే వారు తమ వెంట ఆధార్ కార్డును తీసుకురావాలని తెలిపారు.

## అడవుల సంరక్షకై ప్రత్యేక చర్యలు...

**నల్గొండ, మే 18 (సూర్య సేన):** అడవుల సంరక్షకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం తన చాంబర్లో జిల్లాలో అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు. అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో ప్రభుత్వ భూముల్లోనే కాకుండా ప్రైవేట్ భూముల్లో కూడా ఉన్న అడవి ప్రాంతాలను గుర్తించి వాటిని పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ,ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవుల పరిరక్షణతో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు.అటవీ ప్రాంతాల గుర్తింపులో రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు సమన్వయంతో పని చేయాలని , గ్రామాల వారీగా సర్వే నిర్వహించి చెట్ల సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని ,డీమ్డ్ ఫారెస్ట్‌గా గుర్తింపు పొందే ప్రాంతాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ,భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించేందుకు అడవుల పరిరక్షణ అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు



కలెక్టర్ జె. శ్రీనివాస్ , ఏ డి ఎస్ ఎల్ ఆర్ రాజశేఖర్ , జిల్లా ఫారెస్ట్ అధికారి వై. శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారులు వి .చంద్రమోహన్, వీరేంద్రబాబు హాజరయ్యారు.

## బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి



**పెన్ పహాడ్ మే 18 (సూర్య సేన) :** బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న, సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది,సెర్ప్ కార్యాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, కిశోర బాలికలు, మహిళలతో బాల్య వివాహాలు నిర్మూలించాలని ప్రతిజ్ఞ చేయించారు సందర్భంగా వారు మాట్లాడుతూ. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలలోపు అబ్బాయికి 21 సంవత్సరాలలోపు పెళ్లిలు చేస్తే చట్టప్రకారం నేరం అట్టి పెళ్లిళ్లు పాల్గొన్న పురోహితులకు పాస్టర్లకు కాజాలకు మత పెద్దలకు చట్ట ప్రకారం శిక్షకు పాత్రులు అవుతారు మైనర్ బాలిక పెళ్లిళ్లు చేస్తున్నట్టు ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే 1098, 100 కు సమాచారం అందించాలని తెలిపారు పిల్లల హక్కు లను కాపాడి వారి బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జరుపుకోవాలని సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఎన్ఎం వీరమ్మ, వివో ఏ శనగాని మమత, కారోబార్ కట్టోజుశ్రవణ్,ఆశ కార్యకర్త వెంకటరమణ, కవిత, కిశోర బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## టూరిజం గైడ్ గా శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్యాపేట, మే 18 (సూర్య సేన):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక శాఖ షెడ్యూల్ 18 మే నుండి 23 మే 2026 వరకు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ రిలీజ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న టూరిజం ప్రదేశాలు, మ్యూజియాలు, చారిత్రక కట్టడాల గురించి పర్యటకులకు వివరించడానికి పురావస్తు శాస్త్రం కోర్సు, మ్యూజియాలజీ కోర్సు మరియు టూరిజం గైడ్ గా వ్యవహరించడానికి వారికి అవసరమైన శిక్షణ తీసుకొనుటకు గ్రాడ్యుయేట్ చదువుతున్న లేదా పూర్తి చేసిన వారు అర్హులు వారు తేది: 10-06-2026 లోపు హ్ట్రిజూ:/ /టశీతీఎం.స్త్రశ్రీవ/4ఇస్త్ర+నఖ9ూఖఖు+4నీతీ6 ద్వారా దరఖాస్తు చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగినది. కావున సూర్యాపేట జిల్లాలోని యువత దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్



9849905722 మరియు 9849905723, సూర్యాపేట జిల్లా బి. వెంకట్ రెడ్డి జిల్లా టూరిజం అధికారి సంప్రదించగలరని తెలిపారు

## బ్రాహ్మణ సంక్షేమానికి కృషి....


– ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే సహించం, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్

**రంగారెడ్డి, మే 18 (సూర్య సేన):** తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమం కోసం బ్రాహ్మణ పరిషత్ నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొత్తపేటలోని న్యూ మారుతి నగర్ లోని భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వై. భవాని, వైష్ణవి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీపాద తెలంగాణ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ఆర్థిక, విద్య, వైద్య, పరంగా సహాయం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. సమిష్టిగా ఉండి తమకు రావలసిన సంక్షేమ పథకాలను సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతిన్నా సహించమని బసవరాజు శ్రీనివాస్ అన్నారు . ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు బ్రాహ్మణ పరిషత్ ముందు ఉంటుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్లో విజయవంతంగా కొనసాగుతున్న బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ పై అక్కడికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని తెలంగాణలో అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ 100 కోట్ల నిధులు సమకూర్చే లక్ష్యంగా ముందుకు



సాగుతామని అన్నారు. సొసైటీకి తాను కూడా ఫండ్ ఇస్తానని బసవరాజు శ్రీనివాస్ ఈ సందర్భంగావెల్లడించారు .రాష్ట్రంలో ఉన్న సంఘాల సహకారంతో పరిషత్ బలోపేతం చేసి అందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో చరిత్రలో నిలబడే విధంగా కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి బ్రాహ్మణ సమాజ ఉన్నతి, సంక్షేమం, పునర్నిర్మాణం, కోసం కృషి చేస్తామని అన్నారు. భాగ్యనగరం బ్రాహ్మణ సొసైటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శేష సాయి వరప్రసాద్ ( వైష్ణవి ప్రసాద్) చైర్మన్ వైస్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తులసి శ్రీనివాస్ ,జనార్ధన మూర్తి వక్కలంక శ్రీనివాసరావు, దుద్దు సుబ్రహ్మణ్యం, వారణాసి వంశీ, మంగు రాఘవరావు, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా, పప్పు వెంకట్, కద్ర మూర్తి, ఆంజనేయులు, అబ్బారు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## పిర్యాదుదారుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు చర్యలు



– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ, మే 18 (సూర్య సేన):** నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, సైబర్ మోసాలు, ఆర్థిక లావాదేవీలు, పోలీస్ సంబంధిత ఫిర్యాదులు తదితర అంశాలపై ఎస్పీ ని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం దాదాపు 38 మంది పిర్యాదుదారులు ఎస్పీ ని కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే విచారణ చేపట్టి, చట్టపరంగా త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకంతో ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని, అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ గ్రీవెన్స్ డే ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.

## వడదెబ్బతో మహిళా మృతి

**పెన్ పహాడ్ మే 18 (సూర్య సేన) :** వడదెబ్బతో మహిళా మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మాచారం ఎస్సీ కాలనీకి లో చోటు చేసుకుంది స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గ్రామానికి చెందిన చిత్రం ఎల్లమ్మ వయసు (67) సంవత్సరాలు సోమవారం మాహత్మ జాతీయ ఉపాధి పథకం ఉపాధిలో హామీ పనులకు వెళ్లి పనిచేసి భోజన విరామ సమయంలో చెట్టు క్రిందకి వచ్చి కుప్పకూలింది పనిచేస్తున్న కూలీలు భర్త వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెందిందనీ తెలిపారు మృతురాలకు భర్త నరసయ్య, కుమారులు ఇద్దరు ఉన్నారు ఉపాధి కూలికి వెళ్లి మృతి చెందడంతో గ్రామంలో కుటుంబంలో విషాదఛాయలనుకున్నాయి.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**నల్గొండ, మే 18 (సూర్య సేన ):** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన వినతులను నిర్లక్ష్యం చేయకుండా నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 89, కాగా రెవిన్యూ శాఖకు 29 రాగా, తక్కిన 60 ఇతర శాఖలకు చెందినవి వచ్చాయి. జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పిడి రాజకుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.



# రూ.100 కోట్ల బిజినెస్‌ను మూసేస్తున్నా: వ్యాపారవేత్త సంచలన ప్రకటన



కంటెంట్ క్రియేటర్, వ్యాపారవేత్త అంకుర్ వారికూ సంచలన ప్రకటన చేశారు. విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోర్సులను అందించే తన ం ూ.100 కోట్ల ఆన్‌లైన్ వ్యాపారాన్ని మూసివేయనున్నట్లు ప్రకటించారు. 2020లో ప్రారంభించిన ఈ బిజినెస్ తాను ఊహించిన దానికంటే.. ఎంతో వృద్ధి చెందిందన్నారు. అయినప్పటికీ దీనిని ఇంకా కొనసాగించడంలో అర్థం లేదంటూ..

ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఇది నెట్టింట తీవ్ర చర్చకు దారి తీసింది. 'నేను నా రూ.100 కోట్ల ఆన్‌లైన్ కోర్సుల బిజినెస్‌ను మూసివేస్తున్నా. 2020లో ప్రారంభమైనప్పటి నుంచి నేను ఊహించిన దానికంటే ఇది ఎంతో అభివృద్ధి చెందింది. ఇప్పటివరకు 5 లక్షల మంది విద్యార్థులు కోర్సులు నేర్చుకున్నారు. రూ.100 కోట్ల అమ్మకాలు సాగాయి. రూ.25 కోట్లు లాభాలు వచ్చాయి. అయినా.. దీనిని ఇంకా ఇలాగే కొనసాగించడంలో అర్థం లేదు' అని ఆయన తన పోస్టులో రాసుకొచ్చారు. తన నిర్ణయం గురించిన పూర్తి వివరాలను శనివారం మరో వీడియోలో వెల్లడిస్తానని తెలిపారు. ఈ పోస్టు నెట్టింట వైరల్ అవుతుండగా.. అంకుర్ ప్రకటనపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. అంకుర్ నిర్ణయం వెనుక కృత్రిమ మేధ (ఏఐ) కారణమా అని ఓ నెటిజన్ ప్రశ్నించగా, అయ్యుండొచ్చని వ్యాపారవేత్త సమాధానమిచ్చారు. కాగా.. అంకుర్ మరో కొత్త వ్యాపారాన్ని ఏమైనా ప్రారంభించనున్నాడా అనే సందేహాలను కూడా నెటిజన్లు వ్యక్తం చేశారు.

# డాలర్ @ రూ.96



అమెరికా డాలర్‌తో పోలిస్తే, రూపాయి మారకపు విలువ మరింత కనిష్ఠ స్థాయికి చేరింది. పెట్రోలు, డీజిల్ రిటెయిల్ ధరలను పెంచడంతో, రవాణా దగ్గర నుంచి అన్ని రకాల వస్తు, సేవల వ్యయాలు అధికమయ్యే పరిస్థితి ఉంది. ఈ ఏడాది జనవరిలో డాలర్ విలువ రూ.90 కాగా, ఇప్పుడు రూ.96కు చేరడంతో, దిగుమతి చేసుకునే వస్తువులన్నీ ఖరీదవుతున్నాయి. డాలర్ చెల్లింపులతో ముడిపడినవన్నీ ఆర్థిక భారం కలిగించడం ఖాయం. ఏ దేశ కరెన్సీ విలువ జీవనకాల కనిష్ఠాలకు చేరినా అది హెచ్చరికలాంటిదే. నెలవారీ నిత్యావసరాల బిల్లు, రోజువారీ ప్రయాణ వ్యయాలు, అంతర్జాతీయ విద్యా ఖర్చులు మరింత అధికమవుతాయి. ఆహార వస్తువులు, వంట నూనెలు, ప్యాకేజ్డ్ వస్తువుల ధరలూ క్రమంగా పెరుగుతాయి. మనదేశం నుంచి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు లక్షల్లో ఉంటారు. వీరికి నెల వారీ పంపించాల్సిన మొత్తం అంతకంతకూ పెరుగుతోంది. రూపాయి మారకపు విలువ 5.5% క్షీణిస్తే.. నెలవారీ రూ.50,000 బడ్జెట్‌తో బండి నడిపే మధ్యతరగతి కుటుంబ కొనుగోలు శక్తి, రూ.2,500–3,500 వరకు తగ్గుతుందన్నది ఒక లెక్క. దీనిని దృష్టిలో పెట్టుకునే 'ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని' ఇటీవల ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

రూపాయిపై ఎందుకు ఒత్తిడి.. శుక్రవారం నాటి ఇంటర్‌బ్యాంక్ ఫారెన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ ఇంట్రా డే ట్రేడింగ్‌లో ఆల్‌టైం కనిష్ఠమైన 96.14కు చేరింది. చివరకు 95.86 వద్ద స్థిరపడింది. ముగింపు పరంగా ఇది కూడా రికార్డు కనిష్ఠ స్థాయే. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా డాలర్‌తో పోలిస్తే, రూపాయి విలువ 6% క్షీణించింది.

గత 6 ట్రేడింగ్ రోజుల్లోనే 2% తగ్గింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధ ప్రభావం మరింత తీవ్రరూపం దాల్చొచ్చనే అంచనాల మధ్య ముడిచమురు ధర పెరుగుతోంది. అమెరికాలో రిటెయిల్ విక్రయాలు బాగుండటం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ కొత్త ఛైర్మన్ రేట్ల కోత విధిస్తారనే అంచనాల మధ్య డాలర్ సూచీ రాణించింది. మనదేశ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థాగత మదుపర్లు(ఎఫ్ఐఐ) పెట్టుబడులను ఉపసంహరిస్తూనే ఉండడమూ ప్రభావం చూపుతోంది. ఇవన్నీ కలిసి రూపాయిపై ఒత్తిడి పెంచాయి. ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటే, రూపాయికి కొంతమేర మద్దతు లభించొచ్చని విశ్లేషకులు అంటున్నారు. వీరికి నెల వారీ పంపించాల్సిన మొత్తం అంతకంతకూ పెరుగుతోంది. రూపాయి మారకపు విలువ 5.5% క్షీణిస్తే.. నెలవారీ రూ.50,000 బడ్జెట్‌తో బండి నడిపే మధ్యతరగతి కుటుంబ కొనుగోలు శక్తి, రూ.2,500–3,500 వరకు తగ్గుతుందన్నది ఒక లెక్క. దీనిని దృష్టిలో పెట్టుకునే 'ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని' ఇటీవల ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# నేడు దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్ల సమ్మె...




దేశవ్యాప్తంగా గిగ్‌వర్కర్లు మరోసారి సమ్మెకు దిగుతున్నారు. ఇంధన ధరలు పెరగడం, తక్కువ వేతనాలను నిరసిస్తూ 5 గంటల పాటు ఈ సమ్మె చేపట్టనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారు తమ విధులను బహిష్కరించనున్నారు. ఈ సమ్మెకు గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్ ఆధారిత ప్లాట్‌ఫామ్స్‌తో పనిచేస్తోన్న క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ పార్టనర్లు తాత్కాలికంగా విధులు బహిష్కరించాలని కోరింది. పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచడంతో డెలివరీ వర్కర్లు, డ్రైవర్లపై ఆర్థికభారం పడుతోంది.

ఈ ధరల పెంపుతో నేరుగా 1.2 కోట్ల మంది గిగ్ వర్కర్లు ప్రభావితం కానున్నారని జీఐపీఎస్‌డబ్ల్యూయూ ఆందోళన వ్యక్తంచేసింది. వర్కర్ల ఆదాయాలు పడిపోతున్నాయని, సామాజిక భద్రత ఉండడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తూ గతంలో గిగ్ వర్కర్లు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. దాంతో గిగ్‌వర్కర్లకు సామాజిక భద్రత కల్పనకు సంబంధించి కేంద్రం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది.


# కోడింగ్ కంటే ఏఐతో పనిచేయించడం ముఖ్యం




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ గ్రామర్‌ను తిరిగి రాస్తోంది, ఇకపై టెక్ నిపుణులకు కోడ్స్ రాయడం అంత ముఖ్యమైన పని కాదని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని అన్నారు. మంగళవారం బెంగళూరులో జరిగిన ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఇంటర్నెట్ నుంచి స్మార్ట్‌ఫోన్‌లకు గతంలో జరిగిన ఏ సాంకేతిక మార్పు కూడా ఇంత వేగంగా జరగలేదు.

# ప్రజల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం..

**– డీఎస్పీ ప్రసన్న కుమార్**



సూర్యాపేట, మే 18 (సూర్య సేన): సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపినారు.

# సామాన్యుడికి చమురు చిచ్చు.....



పెట్రోల్ షాక్‌తో ప్రజల జేబుకు చిల్లు రవాణా ఖర్చులు మరింత భారం ఆహార ద్రవ్యోల్బణం భయం కూరగాయలు నుంచి ఈ––కామర్స్ వరకు అన్ని వస్తువుల ధరలపై ప్రభావం పెట్రో ధరల భారం ఎప్పుడూ పెట్రోల్ బంకుల వద్ద మాత్రమే ఆగదు. ప్రతి వంటగదిలోకి, ప్రతి పొలంలోకి, ప్రతి కుటుంబ బడ్జెట్‌లోకి చొరబడుతుంది. ఇప్పటికే పేదలు, మధ్యతరగతి ప్రజలు వంటగ్యాస్‌కు ఎక్కువ చెల్లిస్తున్నారు. రైతులు డీజిల్ ధరను ఎక్కువ భరిస్తున్నారు. కారి?మకులు రవాణాకు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, తక్కువ వేతనాలతో అనేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై పెట్రోలు, డీజిల్ ధరల పెంపుదల అదనపు భారాన్ని మోపుతుంది. అండర్ రికవరీల పేరుతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రజలపై ఆరి?థక భారాన్ని మోపుతున్నాయని దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతోంది. గత సంవత్సరాల్లో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు, తక్కువగా ఉన్నప్పుడు ఆ లాభాలను చమురు సంస్థలు వినియోగదారులకు ఎప్పుడూ అందించలేదని, కానీ పెట్రోలియం ఉత్పత్తులపై భారీ పన్నుల భారం మాత్రం ప్రజలు సంవత్సరాలుగా భరించాల్సి వస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంధన ధరల పెంపు వల్ల రవాణా ఖర్చులు, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవనం అతలాకుతలమవుతుంది. మొత్తం ఆర్థిక వ్యవస్థపై వ్యతిరేక ప్రభావం చూపే అవకాశముంది. ముఖ్యంగా సీఎన్‌జీ, డీజిల్ ధరల పెంపుతో ఆటో డ్రైవర్లు, రవాణా కారి?మకులు, ప్రజా రవాణాపై ఆధారపడే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడే అవకాశముంది.

ఇరాన్ యుద్ధం ప్రభావం ఇరాన్––ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచ చమురు మార్కెట్లను కుదిపేస్తుండగా భారత్‌లో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఆగి ఆగి ఎట్టకేలకు పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచాయి. రెండు నెలలకు పైగా భారీ నష్టాలు భరించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాయి. అదే సమయంలో సీఎన్‌జీ ధరలను కూడా కిలోకు రూ.2 పెంచడంతో రవాణా రంగంపై అదనపు ఒత్తిడి పడింది. ప్రజా రవాణా వ్యవస్థలో డీజిల్ కీలక పాత్ర పోషిస్తుంది. డీజిల్‌పై ఆధారపడే ట్రక్కులు, బస్సులు, వ్యవసాయ యంత్రాలు, కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థలు, మార్కెట్ సరఫరా గొలుసులన్నింటిపై ఇప్పుడు అదనపు భారం పడనుంది. రవాణా సంస్థలు ఇప్పటికే చార్జీలు కనీసం 3% పెరిగే అవకాశం ఉందని హెచ్చరించాయి. టాక్సీ, బస్సు రవాణా, డెలివరీ చార్జీలు కూడా వచ్చే మూడు నుంచి నాలుగు నెలల్లో పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూరగాయలు, పాలు, ధాన్యాలు, మందులు, నిత్యావసర వస్తువుల నుంచి ఆన్‌లైన్ డెలివరీల వరకు ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. డీజిల్ ధరల పెంపుతో సాగు ఖర్చులూ పెరగనున్నాయి. రైతులు పంటలను మార్కెట్లకు తరలించే ఖర్చు కూడా పెరగడంతో ఆహార ధరలు మళ్లీ ఎగబాకే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ద్రవ్యోల్బణం మళ్లీ వేగం? ఏప్రిల్‌లోనే రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరగా, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం 8.3 శాతానికి ఎగిసింది.

ఇప్పుడు ఇంధన ధరల పెంపు కారణంగా వచ్చే మూడు నెలల్లో రిటైల్ ద్రవ్యోల్బణం 5% దాటే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంధన ధరల పెంపుతో రిజర్వ్ బ్యాంక్‌కు ద్రవ్యోల్బణ నియంత్రణ మరింత క్లిష్టం కానుంది. ఇప్పటికే వడ్డీ రేట్ల కోతలపై ఆశలు తగ్గిపోగా, ఇప్పుడు మరింత కఠిన ఆర్థిక విధానాలు కొనసాగించే పరిస్థితి ఏర్పడే అవకాశముంది. దీనివల్ల ధరలు మరింత పెరుగుతాయి. ఇంకా పెరిగే చాన్స్ ఉందా? ప్రస్తుతం చేసిన రూ.3 పెంపు ఆయిల్ కంపెనీల నష్టాలను పూర్తిగా భర్తీ చేయదని నిపుణులు చెబుతున్నారు.

# భారీగా పసిడి, వెండి దిగుమతులు...



దిల్లీ: మనదేశంలోకి పసిడి, వెండి దిగుమతులు ఏప్రిల్‌లో భారీగా పెరిగాయి. ఈ లోహాలపై కస్టమ్స్ సుంకాన్ని పెంచినందున, రాబోయే నెలల్లో ఈ దిగుమతులు తగ్గొచ్చని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ అంచనా వేస్తున్నారు. శుక్రవారం వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. పసిడి దిగుమతులు 81.69% పెరిగి 5.62 బి. డాలర్ల (సుమారు రూ.52,000 కోట్ల)కు చేరుకున్నాయి. వెండి దిగుమతులు 157.16% వృద్ధితో 411 మి. డాలర్ల(దాదాపు రూ.3,800 కోట్ల)కు చేరాయి. 2025–26 మొత్తంమీద 71.98 బిలియన్ డాలర్ల (సుమారు రూ.6.69 లక్షల కోట్ల) పసిడి దిగుమతి అయ్యింది. 2024–25 కంటే విలువ పరంగా ఇది 24% అధికం. పరిమాణం పరంగా 4.76% తగ్గి 721.03 టన్నులకు పరిమితమైంది, యూఏఈకి ఇచ్చిన టారిఫ్ కోటా మినహాయింపు(టీఆర్‌క్యూ) వాటా ఇందులో 8.58 టన్నులే ఉందని అగర్వాల్ తెలిపారు. 2025–26లో వెండి దిగుమతులు 150% వృద్ధితో 12 బి.

డాలర్లకు చేరుకున్నాయి. పరిమాణ పరంగా 42% పెరిగి 7334.96 టన్నులుగా నమోదైంది. మొత్తం ఎగుమతుల్లో 13.78% వృద్ధి ఏప్రిల్‌లో మొత్తం భారత ఎగుమతులు 13.78% పెరిగి 43.56 బి. డాలర్ల (సుమారు రూ.4 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. వృద్ధి పరంగా ఇవి 5 నెలల గరిష్ఠం కాగా, పరిమాణం పరంగా నాలుగేళ్లలోనే అత్యధిక నెలవారీ ఎగుమతులు ఇవే. అయితే దిగుమతులు కూడా 10% పెరిగి 71.94 బి. డాలర్ల (సుమారు రూ.6.76 లక్షల కోట్ల)కు చేరుకోవడంతో వాణిజ్య లోటు ఏప్రిల్‌లో మూడు నెలల గరిష్ఠమైన 28.38 బి. డాలర్ల (దాదాపు రూ.2.66 లక్షల కోట్ల)కు చేరుకుంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నడుమా, దేశ ఎగుమతులు ఆరోగ్యకర వృద్ధిని నమోదు చేశాయని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు(40.31%), మాంసం, డెయిరీ(48%), పెట్రోలియం ఉత్పత్తులు(34.66%), ఇంజినీరింగ్ వస్తువులు(8.76%), ఫార్మా(7.12%) వంటివి రాణించడంతో ఎగుమతుల్లో మంచి వృద్ధి సాధ్యమైంది.



# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈసినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు. ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.

# ప్రత్యేకమైన వ్యక్తిగా నేను భావిస్తా: రాణీ ముఖర్జీ

రణ్‌భీర్ కపూర్ తన ఇష్టమైన నటి రాణీ ముఖర్జీ 30 వసంతాల ప్రస్థానాన్ని సెలబ్రేట్ చేయటానికి భారతీయ సినీ పరిశ్రమ కలిసి ముందుకు రావటం చూసి చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రణ్‌భీర్ కపూర్ మాట్లాడుతూ "రాణీ ముఖర్జీ సావరియా చిత్రంలో నాతో కలిసి నటించారు. నేనెంతో కష్టపడి నటించానని నాకు చెప్పి ప్రోత్సహించిన మొదటి వ్యక్తి తనే. నాకు, ఆమె జరిగిన సంభాషణను నేను మరచిపోలేను. నాకు అవసరమైన సమయంలో ఆమె మాటలు నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. నేను రాణి ముఖర్జీని దగ్గరగా గమనించాను. నేను రాణి వర్క్‌ను చాలా దగ్గరగా గమనించాను. ఆమె గ్రేస్, ఛార్మ్, తెలివితేటలకు ముగ్ధుడినయ్యాను. రాణీ ముఖర్జీ తన 30ఏళ్ల సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేసుకోవటం నిజంగా అద్భుతం. రాణి ముఖర్జీ ఎప్పటికీ ప్రత్యేకమైన వ్యక్తిగా నేను భావిస్తాను.



## ప్రెగ్నెన్సీ పుకార్లపై అవికా గోర్ ఫైర్..

# నిజం ఇదే అంటూ క్లారిటీ ఇచ్చిన నటి

సోషల్ మీడియాలో తన గురించి వైరల్ అవుతున్న ప్రెగ్నెన్సీ వార్తలపై నటి అవికా గోర్ గట్టిగా స్పందించింది. ఎలాంటి ఆధారం లేకుండా తన వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారాలు చేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేసింది. నెటిజన్లలో చక్కర్లు కొడుతు న్న ఈ రూమర్స్‌లో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసిన అవికా, ఇలాంటి నిరాధార వార్తలను నమ్మవద్దని అభిమానులను కోరింది. ఈ సందర్భంగా అవికా మాట్లాడుతూ, "నా గురించి వస్తున్న ప్రెగ్నెన్సీ రూమర్స్ అన్నీ పూర్తిగా ఫేక్. అలాంటిదేమీ జరగలేదు. దయచేసి అబద్ధపు వార్తలను నమ్మకండి" అంటూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. అయితే అదే సమయంలో ఆమె మరో ఆసక్తికర వ్యాఖ్య చేసింది. "ఇంకో నిజమైన వార్త మాత్రం ఉంది. అది ఏంటో త్వరలోనే అందరితో పంచుకుంటాం" అని చెప్పడంతో, ఆమె నుంచి రాబోయే గుడ్ న్యూస్ ఏంటన్న ఆసక్తి ఒక్కసారిగా పెరిగింది. ఈ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో మరోసారి చర్చ మొదలైంది. టెలివిజన్ రంగం నుంచి సినిమా ఇండస్ట్రీకి విజయవంతంగా అడుగుపెట్టిన అవికా గోర్, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలుస్తోంది. 2025లో తన దీర్ఘకాల బాయ్‌ఫ్రెండ్ మిలింద్ చాంద్వానితో అవికా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లో ఒక స్నేహితుడి పార్టీ సందర్భంగా పరిచయం అయిన వీరి స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. జూన్ 2025లో నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట, ఆ తర్వాత తమ బంధాన్ని మరింత బలపర్చుకుంది. ఇద్దరూ కలిసి 'పతి పత్నీ ఔర్ పంగా' అనే షోలో పాల్గొనడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ షో సెట్స్‌లోనే వీరు వివాహం చేసుకోవడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. పెళ్లి తర్వాత కూడా అవికా తన కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రెగ్నెన్సీ పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టిన అవికా, తాను త్వరలో చెప్పబోయే మరో నిజమైన వార్త ఏమిటన్న దానిపై అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ గుడ్ న్యూస్ ప్రొఫెషనల్ జీవితానికి సంబంధించినదా? లేక వ్యక్తిగత జీవితానికి సంబంధించినదా? అన్నది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.



# ఇంతవరకూ ఒక్క హిట్టు పడలేదు



ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ – సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

# రెండు భాగాలుగా 'స్వయంభు'



యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభుపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 2026 ఏప్రిల్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. తాజాగా ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు నిఖిల్ స్వయంగా వెల్లడించడం విశేషం. కథ, విజువల్ గ్రాండియర్ దృష్ట్యా 'స్వయంభు'ను రెండు పార్ట్‌లుగా తీసుకురావాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఈ ప్రకటనతో అభిమానుల్లో ఆసక్తి మరింత రెట్టింపైంది. ఈ సినిమాలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ , నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, భావోద్వేగాలతో కూడిన కథగా ఈ చిత్రం రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. 'స్వయంభు'తో పాటు నిఖిల్ చేతిలో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కిస్తున్న సెన్సేషనల్ సీక్వెల్ కార్తికేయ 3పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే రామ్ వంశీ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ది ఇండియా హౌస్ చిత్రం కూడా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రాలు నిఖిల్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశముంది. కేవలం వెండితెరపైనే కాకుండా, ఇప్పుడు నిఖిల్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నాడు. త్వరలోనే ఒక వెబ్ సిరీస్‌తో ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించాడు. విభిన్న కథాంశాలు, కొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు సాగుతున్న నిఖిల్, తన కెరీర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నాడు.

# బాలీవుడ్ వర్సెస్ టాలీవుడ్

సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ లను సాధించిన హీరోకి క్రేజ్ భారీ రేంజ్ లో మార్కెట్ ఉంటుంది. వాళ్ల నుంచి వచ్చిన సినిమాలను ప్రేక్షకులు అలరించడమే కాకుండా వాళ్ళు కనిపిస్తే చాలు వాళ్ళతో ఫోటోలు దిగడానికి కూడా ఎగబడిపోతుంటారు. ఇక ఇలాంటి క్రమంలోనే మన హీరోలు గత 10 సంవత్సరాల క్రితం వరకు తెలుగు సినిమాలకే పరిమితమయ్యారు. కానీ ఎప్పుడైతే బాహుబలి సినిమా వచ్చిందో అప్పటినుంచి పాన్ ఇండియా స్థాయిలో మన హీరోలు సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు? ఇక ఇప్పటివరకు మన హీరోలు టాప్ లో ఉండాలనే ఆలోచిస్తున్నారు. కానీ బాలీవుడ్ హీరో అయిన రణ్వీర్ సింగ్ దూరంధర్ సినిమాతో సైతం 1000 కోట్ల మార్కెట్ ను దాటేశాడు. కాబట్టి బాలీవుడ్ హీరోలు మరోసారి ఊపందుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాంటి సందర్భంలో వారిని తక్కువ అంచనా వేసి చూడకూడదు. మన ప్రయత్నంలో మనం ఉండాలి అలాగే వాళ్ళ కంటే బెటర్ సినిమాలను చేసి సూపర్ హిట్లను సాధించడానికి తీవ్రమైన కృషి చేయాలి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కూడా మళ్లీ మన హీరోలు బీట్ చేసి వాళ్ళ ముందుకు దూసుకెళ్లే ప్రమాదం కూడా ఉంది? కాబట్టి ప్రతి విషయంలో మన వాళ్ళు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే మంచిదని మరి కొంతమంది సినిమా మేధావులు సైతం మన హీరోలను, దర్శకులను హెచ్చరిస్తున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే వీళ్ళు ఎలాంటి సక్సెస్ ను సాధిస్తారు. తద్వారా వీళ్ళకంటూ ఒక ఐడెంటిటి క్రియేట్ అవుతుందా? లేదా అనేది తెలియాలంటే మాత్రం మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే? ఖాన్ త్రయం పని అయిపోయినప్పటికి నెక్స్ట్ జనరేషన్ బాలీవుడ్ హీరోలందరు కూడా మంచి కాన్సెప్ట్ లను ఎంచుకొని సినిమాలు చేస్తున్నారు. కాబట్టి మన హీరోలు సైతం చాలా చాకచక్యంగా వ్యవహరిస్తూ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తూ తెలుగు ఇండస్ట్రీ స్థాయిని పెంచాల్సిన పరిస్థితి అయితే ఏర్పడింది? ఇక ఏది ఏమైనా కూడా ఇండియాలో ఇప్పుడున్న స్టార్ డైరెక్టర్లందరు మన హీరోల వైపే మొగ్గుచూపుతున్నారు. మన వాళ్ళతో సినిమాలను చేస్తే వాళ్లకు కూడా గొప్ప పేరు వస్తుందని ఆలోచిస్తున్నారు




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com